# రేలపూతలు

గోరటి వెంకన్న



పాటల చేలాంచలాలతో, కె. శివారెడ్డి....7
పల్లె అందాలు ....19
పల్లె నవ్వితే ....22
సెలుక - సేను ....25
కంచెరేగి తీపి....26
పాట పాడేటి పిల్లలు ....28
కొంగమ్మా... ....31
యలమంద....33
అమ్మ ....36
రతనాల సీమ ....38
రేలాదూలా తాలెల్లా... ....41
తెల్లారి పోతుంది ....43
కన్నీరిక చుక్కున్నచో ....46
బాటసారి ....48
పల్లే కన్నీరు ....49
పేదల బతుకులు....55
ఎట్టి పోయే కాలమెప్పుడొచ్చునో... ....58
నెత్తిమీద నీడపాయే ....61
లేత మనస్సు శోకం ....63
నీతి బతుకు ....65
సేతానమేడుందిరా!....67
వహ్వారే ....71
కడుపు తీపి ....74

ఎందుకిట్ల మారెరో ........................................................................................ 76

సగటు బతుకు ........................................................................................ 79

తల్లి ఈరమ్మ........................................................................................ 81

ఓ మంగలన్నా... ........................................................................................ 85

పండు ఎన్నెల పాట ........................................................................................ 89

ఎన్నెల గాపుకుందామా ........................................................................................ 91

మానవీయులు ........................................................................................ 94

దీపమై వెలగాలిరా! ........................................................................................ 97

రాత్రి ........................................................................................ 99

# పల్లె అందాలు

నా పల్లె అందాలు సూసితె కనువిందురో

ఎత్తు వంపుల తోని డొంకదారుల సూడు
యేపుగ పెరిగినట్టి యాపలు ఈదులు సూడు
అల్లుకున్న అడవి తీగె లాదొండ పొదలురో!

సారములేని భూముల్ల ఊరుసుట్టంత మొలిసి
బారెడు మండల కొనలకు బంగారపు పొన్నె కలిగి
వంగిన పొదలల్ల తంగెడు పూలున్నయో

బోనం పటువలకు పసుపుబొట్లు పెట్టుకోని
జోరుగ సిగమూగె సోర ఆడోళ్ళ తీరు
రేల పూత కొమ్మలు సిరిమాన మొలుకుతున్నయో

గాలికి ఊగాటాడుతు నేలకు తలలొంచి
సెరువు నీళ్ళను ముద్దాడుతాయి
నల్లతుమ్మ సెట్లు పల్లె పొలిమేరకెంతందమో

సిత్రాంగ వేషమేసి సిందు రామడెగిరినట్లు
సల్లగాలికి వూగే సద్దసేను వలుపు సూడు
పాలు పట్టిన కంకి మీద పక్షినాలనియ్యదు

# కంచెరేగి తీపి

కంచెరేగి తీపివోలే లచ్చువమ్మో
నీ కంఠమెంత మధురమో ఓ లచ్చువమ్మో
పారే ఏటి అలల మీద
పండు వెన్నెల రాలినట్లు
ఊరే ఊట సెలిమలోన
తేట నీరు తొణికినట్లు
వెండి మెరుపుల నవ్వు నీది లచ్చువమ్మో
నీదెంత సక్కని రూపమే ఓ లచ్చువమ్మో ||కంచెరేగి||

మంచె ఎక్కి కేక పెడితే
కంచి మేకలు సుట్టు చేరును
నీ అల్లరిని ఆ లేగ దూడలు
విళ్ళొకొచ్చి వొదిగిపోవును
పాలిపోయిన కందిసేనే లచ్చువమ్మా
నీవు పాట పాడితే పూత పడుతది లచ్చువమ్మా ||కంచెరేగి||

ఆకు దెంపి అలము దెంపి
మేకలకు నీవు మేపు వేసి
దున్నినెర్రని దుక్కులల్ల
దుసరిపొదల పాన్పుపైన
అలసి నీవు కనుకు పెడితే లచ్చువమ్మా
నింగి తెప్పలొంగి నీడ పడుతయి ||కంచెరేగి||

# యలమంద

మందెంట పోతుండు యలమంద
వాడు ఎవ్వరి కొడుకమ్మ యలమంద
చూస్తె సిన్న పోరగాడే యలమంద
వన్నె రుమాలే కట్టిండు యలమంద

అంగిలేనొంటిపై గొంగడేసుకుండు
అడ్డపంచెను బుడ్డగోసిన పెట్టిండు
కిర్రుతోలు జోళ్ళు కాళ్ళకు తొడిగిండు
కందిజొన్న కొయ్యలెలమంద
కంజు పిట్టోలె పోతుండు యలమంద
వేలెడంత లేడు యలమంద
వెయ్యి మందకె వస్తాదు యలమంద

కరిసేటి పామైన కన్న తల్లంటాడు
కొట్టేటి దొంగది కడుపాకలి అంటాడు
చెట్టు గుట్టలు నాకు సుట్టాలు అంటాడు
కరిసె కందిరీగల సూడ యలమంద
వాడు అందమే గంటాడు యలమంద
వాని పిలుపు వింటే చాలు యలమంద
తేనె పట్టు దారగవారు యలమంద

ఎక్కరాని తుమ్మలెక్కి నరుకుతాడు

# కన్నీరిక చుక్కన్నచో

కన్నీరిక చుక్కన్నచో
ఏ కష్టమయిన భరియింతును
కన్నీరే కనుమరుగైనచో
కమ్ముకొనును కటు సీకటి ||కన్నీరిక||

చెదిరిన కలల వల్ల
విరిగిన మనోఫలకపు
చెక్కిలిపై జాలువారి
చెంత చేర్చుకొని తడిమి
మరల మరల కలల గనుమని
మనస్సును వుయ్యాలూపును ||కన్నీరిక||

అలముకున్న కష్టములలో
అమ్మవోలె ఓదార్చును
తరగని గుర్తులు గుండియ
అంచులపై తడయాడగ
తేనె దారలయి జారి
తూనీగల రాగమొలకు ||కన్నీరిక||

అలసి సొలసి నా తనువు
ఆదమరసి నిదురలుండ
నా కలలలో కన్నీరె రానిచో
ఆ కంటి కునుకు దేనికంట ||కన్నీరిక||

# పేదల బతుకులు

ఏమిమారె ఏమిమారెరా
ఈ పేదల బతుకులు ఎందుకింత హీనంగున్నవిగా

ఇంటి ముందు కొట్టాములా మేకపిల్లల రొచ్చు వున్నది
ఇంటిలోన గంపా కింద కోడిపెట్టల రెట్టా వున్నది
పెంట దిబ్బలంచున వెలసిన ఈ పేదవాళ్ళ కంటి నిండా శోకామున్నదిరా
ముప్పైయేండ్లు నిండనే లేదు ముఖం మీద ముడుతలున్నవి
నలభైయేండ్లు దాటనె లేదు నొసటి మీద గీతలున్నవి
అదృష్ట రేఖలంటారా బుద్ధిజీవుల్లారా వీళ్ళకాకలి కొచ్చిన గీతలురా
ఈ పేదవాళ్ళ ఆకలి గీసిన గీతలంటారా

తిండి పుష్టి లేక పెదవులు ఎండి పగిలి తెల్లగున్నయి
నూనె లేక నెత్తి వెంట్రికలు నారపోసల తీరుగున్నవి
పక్కటెముకల తేలి రెండు బొక్కలొక్కా తానికొచ్చి
నంజు రోగమొచ్చిన తీరుగ ఈ వాడాలల్లా నవుసుకుంటా గోసాతీస్తరురా

మొరము బావి దరుల పొంటి గోంద్రుగప్పల పాకినట్లు
బొక్కలల్ల నీరు గట్టెలు బిక్కమొకామేసినట్లు
మొరము దేలిన వాకిండ్లల్లారా ఈ పేదల బిడ్డలు
నరములోలె కదులుతరెందుకురో

సిన్న అర్రాలల్లా వాళ్ళు గొర్రెలోలె ముడచుకు పంతరు

# సేతానమేదుందిరా!

కంపతారు సెట్లు కొట్టి అమ్ముకోని
కదుపు నింపుకునే కాలమొచ్చినాది
సేతాన మేదుందిరా తెలంగాణ సేలన్ని బీడాయెరా!

భూకంపం వొచ్చి భూమి పగిలినట్టు
రేగళ్ళు సవుకలు నెర్రెలొచ్చినాయి
ఎర్రని దుక్కులు ఇసుక దుబ్బలాయె
ఉసుక భూములన్ని ఉత్త దుమ్మయి పాయె
మొదిమ గడ్డలు గూడరా తెలంగాణ
లొట్టి మొద్దులాయెరా...ఓరన్న ||కంపతారు||

వొయ్యారి బామొచ్చి వరిమళ్ళ మొలిసింది
లొట్టపీసు సెట్లు గెట్టున పెరిగినయి
తరిపొలము తరిగింది బెరికళము మిగిలింది
సెలకంత మొరమయ్యి గొలుకు గొలుకయ్యింది
కలమంద జెమ్ములల్లురా...పాలమూరు
కరువుకు గుర్తయ్యేరా...ఓరన్న ||కంపతారు||

ఆరు అరకలు గట్టె పెద్ద రైతులు గూడ
అరుకటెద్దులమ్మి అరువు కిచ్చిరి పొలం
పేడ ఎరువు లేక భూమిసారం పోయి
సూడ సక్కని నేల మోడువారిపోయె
తేమ వొంద తగ్గిన భూముల్లో

# కడుపు తీపి

కొడుకా...కొడుకా...

కొడుకా దీవెనలయ్యా

కన్నకొడుకా పోయివస్తయ్యా

పాల ప్రాయాన నిన్ను గాలికొదిలినట్టి

బండరాతిని నేను గుండెలేని దాన్ని

కన్నందుకు నన్ను మన్నించు నా తండ్రి

మళ్ళీ జన్మంటుంటే నీ బిడ్డనై పుడుతా ||కొడుకా||

నీవు ఏ తల్లి పంచె జేరినవో నీ అకలిని ఏ తల్లి జూసె

నీ మాదుకే తల్లి సముురంటె నిన్ను ఏ అమ్మ తానమాడించె

నీకు ఏ తల్లి నడక నేర్పించె నీ కన్నీరు ఏ తల్లి తుడిసె

కన్నతల్లిని నేను బొందితొ ఉండగా

ఏడిండ్ల కూనవై గోడాడితివా కొడుకా ||కొడుకా||

అడవిలో సెట్టునయ్యి పుట్టపోతిని నిన్ను ఆకు సాటున దాసెటందుకు

కొమ్మల కోతినైనా కాకపోతిని పొట్టలదిమి ఊరడించెటందుకు

ఎగిరేటి పక్షినైనా కాకపోతిని కంకులేరుకొచ్చి సాదెటందుకు

పక్షిని కాపోతి జంతువును కాపోతి

మనిషియ్యి పుట్టి ఎందుమానోలైతి ||కొడుకా||

మా పుణ్యఫలమై నువ్వు పుడితే నే కన్న కలలెన్నెన్నో కొడుకా

గోరుముద్దలు పెట్టుకుంటా వీరగాథలను చెపుతననుకుంటి

జోలపాటతో రంగరించి విప్లవ త్యాగాలు పాడుతననుకుంటి

# తల్లి ఈరమ్మ

యింటి యాపకింద నొంటిగ కూసొని
సింతల్లో మునిగినావేలా ఓ ఈరమ్మ
ఎంతని కుములుతావమ్మా ఓ ఈరమ్మ ||యింటి||

కాలాన్ని సూసినావు కరువును సూసినవు
కాలిపేలిన బతుకునీదుకొంటొచ్చినావు
వొంటి రెక్కల కొక్క సెణం నిలకడలేక
మంటి పనిలో మగ్గి మాడి పోతావు గాని
కయిగతిని కన్నార నిద్రబోవు ఒక్క దినము
అడ్డెదుంటె గిద్దడొండి పిల్లలకెట్టి
అంబలి గంజితో ఆకలి ఆర్పుకొని
ఎన్నేండ్లు ఎట్టి చేసిన ఓ ఈరమ్మ
ఎవ్వరికి సుఖమొచ్చెనే ఓ ఈరమ్మ ||యింటి||

సెనగ సేలలముదీయ సేనుకూలికి బొయ్యి
ఎదురు పొదవోలే నీయెన్నొంచి నావంటె
మడిపెట్టు అయ్యే వరకు మెడలెత్తి సూడవీవు
యాసంగి వరిసేల కోత మునుంవడితె
సెరువు నీటలలోలె పరుగులే వెడుతావు
భిగపెట్టు వరిమొదలు తలమీద మోసుకొని
సుడిగాలి పరుగోలె మడికట్ల మీద నడిసి
మెడపట్లు గుంజి వాసేన ఓ ఈరమ్మ
సిగనెత్తి పిడస కట్టేన ఓ ఈరమ్మ ||యింటి||

# పండు ఎన్నెల పాట

ప్రవహించె మా పాటను కాల్చి
పగ దీరిందని మురుస్తున్నరు
ఓటమి ఎరుగని పాటకు పోటేది
బాటను చూపే పాటకు సాటేది
పాణిగ్రాహి ప్రాణాలను తీసిన
పంభజముకు దర్వు ఆగిపోయెన
నూతన్ ఎదలో బాకు దించిన
ఏకునాదం మూగపోయెన
గోపాల్ కవి గొంతు నులిమిన
పరుపుబండ మెరుపులాగెన
పాటమీద మీరు తూటా పేల్చితే
గూటెం దెబ్బై గుండెలో తంతది ||ప్రవహించె||

పాట నాగళ్ళెత్తిన భుజాల మీద
నైజామోడి పాడెను మోసిన
పోరుగడ్డ ఈ తెలంగాణలో
కత్తి పదునుపై నెత్తురొలుకుతూ
కదంతొక్కి రణదర్వు లేసిన
పొత్తిళ్ళ మెరిసిన నెత్తురు పాటను
పట్టలేరురా ప్రాణ ఆయువును
ముట్టలేరురా జీవనాదమును ||ప్రవహించె||

# మానవీయులు

మానవీయుల మరువబోకన్న మంచినీ పెంచిన
లోకహితులను తలుసుకోరన్నా
అన్నా! నీకు నీవే ప్రియంబనుకుంటె
నిరంతరంబు నిన్నొక కంట కనిపెట్టెనే బుద్ధుడు
ప్రజాయుద్ధము సలుపె యోధుడు
తనపైన తానే యుద్ధమొనరించు కొమ్మనే మావో!

రాజులు దొరలిచ్చే కానుకల రాళ్ళవోలె విసిరేసి కొట్టి
ఆకలితో అల్లాడే పేదల సాదరంగా ఆశీర్వదించి
వీధి వీధినా బిచ్చమెత్తి దీనజనులకు పంచిపెట్టె
బాధలతో విలపించే రోగుల సేవతోన నయంజేసి
భోగముల నిరసించి మాయా వాదములపై పోరు సలిపిన
షిరిడిసాయి మానవత బోధ
మతపరిధి దాటిన పరమనైతిక భావనోరన్న!

కన్నకొడుకుల కన్న మిన్నగ కక్కడిని తానాదరించెను
మతములను తులనాడి సిద్ధుని కచలతత్వంబెరుకపరిచెను
అచ్చమాంబ ఇల్లు చేరి ఆలమందల కాసినాడట
సుత్తి బారిసె వట్టి కమ్మరి వృత్తిలో జీవించెగాని
మతములను నెలకొలిపి లోకుల మహిమలతో భ్రమపెట్టలేదు
వీరబ్రహ్మం యోగిరోరన్నా
నిరతంబు శ్రమతో త్యాగతత్వం నెరుక పర్చెన్నా!

# దీపమై వెలగాలిరా!

తెంతింటరెల్లనీకే ఓ తమ్ముడా
తంటాలు పడితెట్లరా ఓ తమ్ముడా

ఓపికతో చదివి ఒడ్డుకెక్క లేక
ఒకటికి పదిసార్లు వరుసగా రాస్తివి
ఫీసు లొడుసుడెగానిరా ఓ తమ్ముడా
పాసుగాపోతె ఎట్లరా ఓ తమ్ముడా

హమాలి పనిజేసి ఐఏఎస్ రాసి
అయ్యెనట కలెక్టర్ ఆ మహారాష్ట్రలో
అట్ల సవాల్ తీసుకొని ఓ తమ్ముడా
సదివిన బాగుండెరా ఓ తమ్ముడా

ప్రతిభతో పాసైనా ఫలితముంటది గాని
తప్పి ఫైయిలై పోతే తప్పేది ఏముంది?
నెత్తికి సేతులేరా ఓ తమ్ముడా
ఎత్తుకో మట్టితట్ట ఓ తమ్ముడా

చాయ్ కొట్టో పాన్ డబ్బో శాతమైనా దందవెట్టు
పెట్టువడి లేదంటే పట్టుకో కట్టె చేత
జంగిడి బర్లున్నవీ ఓ తమ్ముడా
మేకల మందున్నది ఓ తమ్ముడా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Relaputalu**

* * *